రేపు పోషకుల సమావేశం

నిర్మల్ అర్బన్, మార్చి 15 : జిల్లా లోని అన్ని పాఠశాలల్లో శనివారం పోష కుల సమావేశాన్ని నిర్వహించాలని జిల్లా విద్యాధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల విద్యాధికారులు, జిల్లా కోఆర్డి నేటర్లు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పర్య వేక్షించాలని సూచించారు.

ఓటు వేయడం పౌరుడి బాధ్యత

దస్తురాబాద్,మార్చి13 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయడం ప్రతి పౌరుడి బాధ్యతని ఆర్ఐ గంగన్న తెలి పారు. మండలంలోని కొత్త పెద్దూర్, మున్యాల గ్రామ పంచాయతీ కార్యాయాల్లో శుక్రవారం ఈవీఎం పని తీరుపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి రాజే శ్వరి, జూనియర్ అసిస్టెంట్లు ఉన్నారు.

లైన్‌మన్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

కడెం, మార్చి 15: ట్రాన్స్‌కో, డిస్కం లు రాష్ట్రస్థాయి స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలను మూడు రోజులుగా యాదగిరిగుట్టలో నిర్వహించారు. 33 జిల్లాలకు చెందిన 150 మంది పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో కడెంకు చెందిన జూనియర్ లైన్‌మన్ అగ్నిమెట్ల మహేశ్ మూడో బహుమతి సాధించారు. ఈ సందర్భంగా మహేశ్‌ను ఏఈ సుమ న్‌కుమార్, సిబ్బంది సన్మానించారు.

పశువులకు గాలికుంటు టీకాలు

పశువులకు టీకా వేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, మార్చి, 15: గాలికుంటు టీకా పశువులకు రక్ష అని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పేర్కొన్నా రు. శుక్ర వారం పట్టణంలోని గోశాలలో పశువులకు గాలికుంటు నివా రణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వ్యాధులు సోకకుండా కేంద్ర ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సిన్ వేస్తుందన్నారు. ప్రతి ఆరు నెలలకోసారి టీకాలు వేయాలని సూచించారు. నాయకులు మల్లేశ్, తూమోల్ల దత్తాత్రి, గంగాధర్, పశు వైద్యాధికారి డాక్టర్ విఠల్ ఉన్నారు.

దిలావర్‌పూర్, మార్చి 15 : పశువులకు గాలికుంటు నివా రణ టీకాలను తప్పక వేయించాలని పశువైద్యాధికారి నందకు మార్ సూచించారు. శుక్రవారం మండలకేంద్రమైన దిలావర్ పూర్‌లో గోజాతి, గేదే జాతి పశువు లకు ఉచితంగా టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో పశువైద్యసిబ్బంది మంజూశ, శైనాజ్‌బేగాం, ప్రభాకర్ ఉన్నారు.

ముధోల్, మార్చి, 15 : మండలంలోని గన్నోరా గ్రామంలో 96 ఆవులు, 48 బర్రెలకు గాలికుంటు టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి రాజేష్ తెలిపారు. పశువుల్లో వ్యాధులు వస్తే వైద్యు లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీ నారాయణ, మాజీ సర్పంచ్ కిష్టయ్య ఉన్నారు.

కవిత అరెస్టు రాజకీయ కుట్రే

- బీఆర్ఎస్ నేతల ఆగ్రహం
- ఇది అప్రజాస్వామికమంటూ మండిపాటు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రప్రభుత్వ కనుసన్నల్లో రాజకీయ కుట్రలో భాగంగానే ఆమెను అరెస్టు చేశారంటూ మండిపడుతున్నారు. కేసు విచారణలో ఉన్నందున అరెస్ట్ చేయబోమని సుప్రీం కోర్టుకు మాట ఇచ్చి... ఇప్పుడెలా తప్పుతున్నారని ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు రోజే అరెస్టు చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని పేర్కొంటున్నారు. బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను నైతికంగా దెబ్బ తీసే ప్రయత్నయని, ఇది అప్రజాస్వామికం, అనైతికం, అక్రమమని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత

బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేకే నీచ రాజకీయాలు

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేక బీజేపీ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నది. ఎమ్మెల్సీ కవిత కేసు కోర్టులో విచారణలో ఉండగా, ఇప్పుడు అరెస్టు చేయడం సరికాదు. దర్యాప్తు సంస్థలు బీజేపీ ప్రభుత్వా నికి వత్తాసు పలకడం ఏ మాత్రం సరికాదు. మోదీ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతోనే విచా రణ పేరుతో కవితను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం. బీఆర్ఎస్‌కు ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని బీజేపీ ప్రభుత్వం దిగుజారుడు రాజకీయాలకు పాల్పడు తున్నది. ప్రతిపక్షాల నాయకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడడాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారు. **-జోగు రామన్న, మాజీ మంత్రి**

బ్రిటీష్ పాలనను తలపిస్తున్నది

కేంద్రం తీరు బ్రిటీష్ పాలనను తలపిస్తున్నది. ప్రజాసమస్యల పరిష్కారం కోసం గళమెత్తుతున్న ప్రతిపక్ష నాయకులపై బీజేపీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది. నిరంకుశ ధోరణి అవలంబిస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. ఎమ్మెల్యే కవితను ఈడీ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. కేంద్ర పరిధిలోని సీబీఐ, ఈడీ, ఐటీలాంటి సంస్థలను బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నది. ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారు. **- అనిల్ జాదవ్, ఎమ్మెల్యే బోథ్**

ఇది ముమ్మాటికీ కుట్రే..

నిర్మల్, మార్చి 15: బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టును తీవ్రంగా ఖండి స్తున్నం. ఇందులో ముమ్మాటికీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కుట్ర ఉన్నట్లు స్పష్టమవుతున్నది. రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బకొట్టేందుకే ఈ రెండు పార్టీలు కుట్రలు పన్నుతున్నాయి. ఈ కేసులో ఎలాంటి బలం లేదు. ఎమ్మెల్సీ కవిత తన నిజాయితీని నిరూపించుకొని నిర్దోషిగా బయ టకు వస్తారు. **- లోలం శ్యాంసుందర్, జడ్పీ మాజీ చైర్మన్**

అరెస్టు అన్యాయం

నిర్మల్, మార్చి, 15: ఎమ్మెల్సీ కవి తకు సంబంధించిన లిక్కర్ కేసు సుప్రీం కోర్టులో విచారణలో ఉండగా ఎలాంటి ముందస్తు సమా చారం లేకుండా ఈడీ అధికారులు అరెస్టు చేయడం అన్యాయం . పూర్తిగా చట్టాన్ని అతిక్రమించడమే అవుతుంది. రాజకీ యంగా కేసీఆర్‌ను ఎదుర్కొనలేక బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అక్రమ అరెస్టులకు పాల్పడుతూ పార్టీని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయి. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు పొందవచ్చనే దురాలోచనతోనే బీజేపీ ఈడీని ఉసిగొల్పి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నది. తెలంగాణ ప్రజలు అంతా గమనిస్తున్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు గుణపాఠం తప్పదు.
- వీ సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి

అడెల్లి ఆలయంలో కోరుట్ల ఎమ్మెల్యే పూజలు

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న అడెల్లి ఆలయ సిబ్బంది

సారంగాపూర్, మార్చి 15 : మండలం లోని అడెల్లి పోచమ్మ ఆలయాన్ని శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ దర్శిం చుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ సిబ్బంది అధికారికంగా స్వాగతం పలికారు. ఆల యంలో ఎమ్మెల్యే సంజయ్ ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ సిబ్బంది ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఇందులో సీని యర్ అసిస్టెంట్ రమణరావు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల తో అప్రమత్తంగా ఉండాలి

దస్తురాబాద్ : ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ యాసీర్ ఆర్ఫాత్

దస్తురాబాద్, మార్చి 15 : సైబర్ నేరగా ళ్లతో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ యాసీర్ ఆర్ఫాత్ సూచించారు. ఆకొండపేటలో శుక్ర వారం గ్రామ ప్రజలకు రోడ్డు నియమాలు, సైబర్ నేరాలు, హెల్మెట్ వాడకంపై అవగా హన కల్పించారు. బ్యాంక్ అకౌంట్, పిన్ నంబర్లు, ఓటీపీ నంబర్లు ఎవరికీ చెప్పవద్ద న్నారు. సంబంధిత బ్యాంక్‌కి వెళ్లి సమస్యల ను పరిష్కరించుకోవాలని సూచించారు. రా బోయే ఎన్నికల్లో విధిగా ఓటు హక్కును విని యోగించుకోవాలన్నారు. పోలీసు సిబ్బంది లక్ష్మణ్, దయాకర్, సురేందర్ పాల్గొన్నారు.

మహాలక్ష్మి ఆలయంలో చోరీ

నిర్మల్ అర్బన్, మార్చి 15 : నిర్మల్ పట్ట ణంలోని బంగల్‌పేట్ కాలనీలోని మహాలక్ష్మి ఆలయంలో చోరీ జరిగినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం సాయంత్రం పూజారి ఆలయం మూసివేసి వెళ్లారు. మరు సటి రోజున శుక్రవారం ఆలయానికి వచ్చే సరికి హుండీ కనిపించలేదు. దీంతో ఆలయ కమిటి సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు, క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్ సిబ్బంది వెతుకగా కొద్ది దూరంలోగల పోచమ్మ ఆలయం వెనుకకు తీసుకెళ్లి హుండీ పగుల గొట్టి నగదుని అప హరించుకొని వెల్లారు. క్లూస్ టీం సభ్యులు వేలిముద్రలను సేకరిం చారు. కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ అనిల్ తెలిపారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

సోన్, మార్చి 15: నిర్మల్ మండలంలోని చిట్యాల్ గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ ఉన్న త పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశా న్ని నిర్వహించారు. పది సంవత్సరాల పాటు ఒకే దగ్గర కలిసిమెలిసి చదువుకొని రానున్న రోజుల్లో బాగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని విద్యార్థులను కోరారు. అనం తరం 9వ తరగతి విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు గజపల్లి నర్సయ్య, లక్ష్మిప్రసాద్‌రెడ్డి, పోతన్న, వహీద్, రాజేశ్వర్, దీవెన, విద్యార్థులు పాల్గొన్నారు.

కుంటాల, మార్చి, 15: కుంటాల జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల విద్యాధికారి, హెచ్ఎం ముత్యం, ఎస్ఐ రజి నీకాంత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బస్సు ట్రిప్పులు పెంచాలంటూ మహిళ ల ధర్నా

సారంగాపూర్, మార్చి 15 : మండలంలో ని మలక్‌చించోలి గ్రామానికి చెందిన మహి ళలు అదనంగా బస్సు ట్రిప్పులు పెంచాలం టూ శుక్రవారం ధర్నా చేశారు. నిర్మల్ నుంచి మలక్‌చించోలి గ్రామానికి వచ్చిన బస్సును నిలిపివేసి మహిళలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు మాట్లాడుతూ తమ గ్రామానికి రెండు ట్రిప్పులు రావడంతో ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని పేర్కొన్నారు. సమయానికి బస్సు రాకపోవడంతో మూడు కిలోమీటర్లు కాలిన డకన వెళ్లి బస్సు ఎక్కాల్సి వస్తోందని వాపో యారు. అదనంగా ఏడు ట్రిప్పులు బస్సు నడుపాలని డిమాండ్ చేశారు.

ఇచ్చిన అప్పును చెల్లించాలని నిరసన

దస్తురాబాద్, మార్చి 15 : తీసుకున్న అప్పును తిరిగి చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట మండలంలోని చెన్నూర్ గ్రామానికి చెందిన కనగంటి మల్లేశ్ శుక్రవారం 2వ రోజు ఒంటి కాలుపై నిలబడి తన నిరసనను వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన తిప్పని సతీశ్‌కు రూ.47 వేల అప్పు ఇచ్చాను అని అతను తనకు డబ్బులు చెల్లించేలా గ్రామ ప్రజలు కృషి చేయాలని కోరారు.

నేతకాని కులస్తులను ఆదుకోవాలి

నిర్మల్ టౌన్, మార్చి15 : రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి 16 కులాలను ఆదుకునేందుకు ప్రత్యేక ఫెడరేషన్‌లు ఏర్పాటు చేయడం సంతోషమని అయితే నేతకాని మహావీర్ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ కులాలను ఆదుకోవాలని నేతకాని మహావీర్ కులస్తుల పోరాట సమితి జిల్లా నాయకులు హరిదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో తాము భవిష్యత్ కార్యచరణ ప్రకటించి పోరాటం చేస్తామని అన్నారు.

హక్కులపై అవగాహన కల్పించాలి

అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

నిర్మల్ టౌన్.మార్చి15: వినియోగదారుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలె క్టర్ కిశోర్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాల యంలో శుక్రవారం వినియోగదారుల దినోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మార్కెట్‌లో ఏ వస్తువు కొన్నా బిల్లు తప్పని సరిగా తీసు కునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మోసం జరిగినట్లు గుర్తిస్తే, వెంటనే విని యోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయాలన్నారు. జిల్లాలో వినియోగదారుల ఫోరం నకిలీల నివారణ మోసాలపై ప్రత్యేకంగా పరిశీలన చేయాలని పేర్కొ న్నారు. ఆర్డీవో రత్నకళ్యాణి, పౌరసరఫరాల అధికారులు నందిని, శశికళ, మెప్మా పీడీ సుభాష్, ఎల్‌డీఎం చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఎంపిక చేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

లక్కీడ్రా ద్వారా విదార్థుల ఎంపిక

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పబ్లిక్‌స్కూల్‌లో ఒకటో తరగతి ప్రవేశాల కోసం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా ఎంపికను నిర్వహించారు. మొత్తం14 మంది విద్యార్థులు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకు న్నట్లు అధికారులు తెలిపారు. 2024-25 విద్యాసంవ త్సరానికి హైదరాబాదులోని బేగంపేట పబ్లిక్ పాఠశా లలో ప్రవేశం కల్పించనున్నట్లు వారు వివరించారు. నర్సాపూర్(జీ) మండలం తురాటి గ్రామానికి చెందిన గడ్డం తన్వీ ఎంపికైందని చెప్పారు. మరో ఇద్దరు విద్యా ర్థుల పేర్లను వెయిటింగ్‌లో ఉంచినట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వర్ గౌడ్ తెలిపారు. ఎంపి కైన విద్యార్థినికి ఉచిత చదువుతో పాటు వసతి కల్పిస్తా రని అధికారులు వివరించారు. అధికారులు లత, శ్రీదేవి, శ్రీనివాస్, సుభాష్, అంజీప్రసాద్, గంగాధ రయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యా హ్న భోజనం అందిస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని శుక్రవారం వంట కార్మి కులు కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ కిశోర్‌కు మార్‌కు వినతిపత్రం అందించారు. కార్మికులకు గౌరవ వేతనం రూ.3000 ఇవ్వాలని, కోడిగుడ్ల బిల్లులు వెంట నే విడుదల చేయాలని కోరారు. బిల్లులు రాకపోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవే దన వ్యక్తం చేశారు. ఇక్కడ నాయకుడు రమేశ్, వంట కార్మికులు మైసవ్వ, లక్ష్మి మానస, భాగ్య ఉన్నారు.

17న రాష్ట్రస్థాయి క్రికెట్ ఎంపిక పోటీలు

నిర్మల్ అర్బన్, మార్చి 15: పట్టణంలోని లక్కి క్రికెట్ అకాడమినందు ఈనెల 17న ఆదివారం ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, సీనియర్ టీ-10 క్రికెట్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సెక్రటరీ సందీప్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి న క్రీడాకారులను 22 నుంచి 24 వరకు జాతీయస్థాయిలో పాల్గొంటారని మరిన్ని వివరాలకు 8106108335 సుదర్శన్‌ను సంప్రదించాలన్నారు.

జడ్పీ పాఠశాల విద్యార్థులకు సామగ్రి పంపిణీ

కడెం, మార్చి 15: లింగాపూర్ జడ్పీ పాఠశాలలో శుక్రవారం ఫేర్‌వెల్ డే నిర్వహించారు. గ్రామానికి చెందిన ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో పదో తరగతి విద్యార్థులకు 77 మందికి రూ.10వేలు విలువైన పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో లింగాపూర్ ఎంప్లా యీస్ అసోసియేషన్ (ఎల్ఈడబ్ల్యూఏ) గౌరవాధ్యక్షుడు దానవేణి మల్లేశ్, అధ్యక్షుడు బొమ్మిడి మహేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఉప్పులూటి గంగారాం, కుర్ర శేఖర్, బొమ్మిడి రాజేందర్, వేములవాడ రమేశ్, బట్టి కృష్ణ, జడ్పీటీసీ పురపాటి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు చేయించుకోవాలి

దస్తురాబాద్, మార్చి 15 : ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు చేయిం చుకోవాలని పీహెచ్‌సీ వైద్యురాలు చందన కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వ హించారు. అనంతరం 22 మంది గర్భిణులకు న్యూట్రీషన్ కిట్లు అందజే శారు. కార్యక్రమం లో హెచ్ఈవో వేణుగోపాల్, హెచ్‌వీ లలిత, ల్యాబ్ టెక్నీ షియన్ రాజేందర్, స్టాఫ్ నర్సు పల్లవి, హెల్త్ అసిస్టెంట్లు రవి పాల్గొన్నారు.

ఎఫ్‌పీవోకు రూ. 15 లక్షల అగ్రికల్చర్ డ్రోన్ పంపిణీ

పెంబి, మార్చి 15: సహకార , ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటుతో రైతులు అర్థికంగా ఎదగవచ్చని భారతీయ రైతుల ఎరువుల సంస్థ ఇఫ్కో రాష్ట్ర మేనేజర్ కృపాశంకర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పెంబి గిరిజన రైతు ఉత్పత్తిదారుల సంస్థ, వ్యవసాయ శాఖల సమ న్వయంతో మక్క పంటపై మండల స్థాయి సదస్సు నిర్వహించారు. పెంబిలో 600 మంది రైతులు రూ. 1.5 కోట్లతో ఎఫ్‌పీవో ఏర్పాటు చేసుకుని ముందుకు సాగడం సంతోషంగా ఉందన్నారు. ఎఫ్‌పీవో మంరింత అభి వృద్ధి చెందాలని ఇఫ్కో సంస్థ తరపున రూ. 15 లక్షల విలువ గల అగ్రిక ల్చర్ స్ప్రే డ్రోన్ , ఎలక్ట్రిక్ అటో రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో ఏఈవోలు రాజ్‌కుమార్, గంగాజల, ఎఫ్‌పీవో అధ్యక్షుడు టీకాజీ, సీఆర్‌డీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సాయన్న

నిర్మల్‌టౌన్, మార్చి15 : దళిత వికాస సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా నిర్మల్‌కు చెందిన సట్టి సాయన్నను నియమిస్తూ ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్దార్థ తెలిపారు. దళితుల సంక్షే మం కోసం సాయన్న చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు. దళితుల సంక్షేమం కొరకు పాటుపడుతానని తెలిపారు.

కుష్ఠు వ్యాధి నివారణకు కృషి చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, మార్చి,15: కుష్ఠు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమ నిర్వహణ అధికారి డా. రవీందర్‌రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలో కుష్ఠు వ్యాధి ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వ్యాధి సోకితే ఆందోళన చెందవద్దన్నారు. చికిత్స ద్వారా నయమవుతుందన్నారు.

నర్సరీ పరిశీలన

దిలావర్‌పూర్, మార్చి 15 : ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో చేపడుతున్న నర్సరీల్లో మొక్కలు ఎండకుండ జాగ్రత్తలు తీసుకోవాలని ఈజీఎస్ ఏపీవో దివ్యారెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని సముందర్‌పల్లీ గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీ, పల్లే ప్రకృతి వనాన్ని ఆమె పరిశీలించారు.

వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

నిర్మల్ చైన్‌గేట్,మార్చి,15: నిర్మల్ ప్రభు త్వ వైద్య కళాశాలలో పలు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా శుక్రవారం కళాశాలలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, సీనియర్ రెసిడెంట్ పోస్టులు ఉండగా వివిధ ప్రాం తాల నుంచి అభ్యర్థులు ఇంటర్వ్యూకు వచ్చారు. 39 మంది అభ్యర్థులు ఇంట ర్వ్యూకు రాగా అధికారులు ధ్రువీకరణ ప త్రాలు పరిశీలించారు. ప్రిన్సిపాల్ జీవీడీఎస్ ప్రసాద్, సూపరింటెండెంట్, ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్ టౌన్, మార్చి15 : నిర్మల్ పట్టణం దివ్యనగర్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మ తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫ రాలో అంతరాయం ఉంటుందని ఏడీఏ రవికుమార్ తెలిపారు. ఉదయం 10 నుండి 11.30 వరకు మరమ్మతులు చేపడుతు న్నట్లు వారు పేర్కొన్నారు. దివ్యనగర్, ఏఎ న్‌రెడ్డికాలనీ, శాంతినగర్, వినాయకనగర్, కురన్నపేట, బ్రహ్మపురి, వెంకటా ద్రిపేట్, బాలాజీవాడ, దత్తాద్రినగర్, షేక్‌సాహెబ్ పేట్ తదితర కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని వివరించారు.

షీటీం ఆధ్వర్యంలో అవగాహన

సోన్, మార్చి 15 : మండలంలోని లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా, రోడ్డు నియమ నిబంధనలు, సైబర్ క్రైమ్, తదితర వాటిపై అవగాహన కల్పించారు. విద్యా ర్థులు ఆపద సమయంలో 100కు ఫోన్ చేసి నట్లయితే వెంటనే పోలీసులు క్షణాల్లో వచ్చి రక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీటీం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సోన్, మార్చి 15: మండలంలోని కూచన్‌పెల్లి గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులు ప్రారంభించారు. రూ. 6లక్షలతో నిర్మించే ఈ సీసీ రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మెట్టు రాజేశ్వర్, లింగన్న, తదితరులున్నారు.

పోషణ పక్షోత్సవాలు

లక్ష్మణచాంద, మార్చి 15 : సంపూర్ణ పోషకాహారం తీసుకోవడం ద్వారా వ్యాధులు దూరమవు తాయని సీడీపీవో నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో పోషణ పక్షోత్సవాలలో భాగంగా బాలింతలు, గర్భిణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారాలను ప్రద ర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో మధుసుధన్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ బాగ్యవతి, అంగన్వాడీ టీచర్లు పద్మ, వరలక్ష్మీ, ప్రేమలత, రాజమణి, ప్రేమల తది తరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ. 26 వేల విరాళం

కడెం, మార్చి 15: మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆలయానికి అదే గ్రామానికి చెందిన ఆర్ఎంపీ బొంతల భూమన్న రూ. 26వేల విలువ గల సీసీ కెమెరాలను ఆలయానికి అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి విరాళం అందజేసిన భూమన్నను కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నేతల వెంకటేశ్, సభ్యులు పంచతి సత్తన్న, స్వామి, వెంకటేశ్, ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

పెంబి, మార్చి 15: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ శంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మందపల్లి గ్రామంలో ఓటు వినియోగం, ట్రాఫిక్ నిబందనలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్స్‌రెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు 1.60 లక్షల మూల్యాంకన పేపర్లు

నిర్మల్ అర్బన్, మార్చి 15 : జిల్లాకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించి లక్షా 60 వేల మూల్యాంకన పేపర్లు రానున్నాయని క్యాంపు ఆఫీసర్ పరశురాం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు లక్ష పేపర్లు వచ్చాయని, ఇంకా 60వేల పరీక్ష పేపర్లు రావాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శనివారం నుంచి స్పెల్ వన్‌లో భ